

## ఆర్. వి. జి. కృష్ణమూర్తి

[illegible]

[illegible] బయలుదేరి [illegible]

[illegible]

[illegible] బయలుదేరింది [illegible]

[illegible]

[illegible] అంతే! [illegible]

ప్రతిరోజూ చూడంగానే ఆమె మొహంలోకే చూస్తుంటున్నాడు. ఆమె నళిని! రావు కంటికి రెప్ప! రావు పెంచే గులాబిమొక్క! రావు హృదయం! రావు మనస్సు! రావు సర్వస్వమూ!!

నళినిలేందే రావు లేడు! రావు వుండకుంటే నళిని గైర్‌హాజర్! ఆమె చూపు అతన్ని మరో ప్రపంచంలోకి తీసుకుపోగలదు. ఆమె స్పర్శ అతన్ని యీలోకంలోని సుఖదుఃఖాలకూ, కష్టనిష్ఠూరాలకూ, అన్నిటికీ అతీతుణ్ణిగా చేయగలదు.

అందుకే కాబోలు నళిని రావును పట్టుకు కూర్చోవడంతోనే జీపు స్పీడు తగ్గిపోయి నెమ్మదిగా అలా మందగమనలా వెళ్తోంది. ఇక అలాంటి సమయంలో రావుని పలకరించి లాభంలేదు.

రాధ ఏమీ మాట్లాడకుండా కూర్చుంది. ఆమెను ఒట్టి "అందమైన అమ్మాయి" అంటే అది అన్యాయమే అవుతుంది. ఆమె కళ్ళు ఎప్పుడూ నవ్వుతుంటాయి. ఏవేవో మాట్లాడుతుంటాయి. ఎదటివాళ్ళని చిలిపిగా పలకరిస్తాయి. ఒకనాడు సృష్టికర్త తీరిగ్గా తిని కూర్చుని సరస్వతీదేవి హుషారుగా పసందైన కబుర్లు చెబుతూంటే వింటూ రాధ అవయవాలన్నీ తీర్చిదిద్దాడేమో!

శ్రీహరికి స్త్రీ అంటే యింతవరకూ ఓ అభిప్రాయం కుదిరినట్టులేదు. వేళకింత తిండి, నిద్రా మనిషికి ఎలా అవసరమో అలాగే భార్యానూ! అంతే! అతగాడికి ఆవిడ సాన్నిధ్యంలో నందనవనాల్లో హుషారుగా షికార్లు కొట్టాలనీ జీవితంలో ఎవరూ కనీవినీ ఎరుగని మధుర ఆనందాలని అనుభవించాలనీ, స్త్రీ కురిపించే ప్రేమామృతాన్ని జుర్రుకోవాలనీ లేనేలేదు.

ఆఫీసునుంచి ఇంటికి రావడంతోటే అలా విశ్రాంతిగా కూర్చోడానికి ఓ సోఫా అందంగా అనుకూలంగా వుండాలి. అలాగే ఓ స్త్రీ కూడా సున్నితమయిన శరీరం కలదిగా, విశాలమయిన వక్షం కలదిగా, తీగలా సన్నగా, ఆరోగ్యంగా వుండాలని కోరుకుంటాడు శ్రీహరి. శ్రీహరి హృదయంలో స్త్రీ అంటే అంతకన్నా ఉన్నతమయిన అభిలాష లేనే లేదు.

జీపు తిన్నగా వెళ్తోంది. రోడ్డు వారనే చెరువుమీంచి వీచే చల్లటిగాలి శరీరాల్ని చక్కలిగిలి పెడుతోంది. కొంగలు బారులు తీర్చి ఆకాశంలో ఎగిరిపోతున్నాయి. అక్కడక్కడా కుందేళ్ళు రోడ్డుమీద అటూఇటూ పరుగెత్తుతూ పొదల్లోకి దూరుతున్నాయి.

నళినీరావులకి పెళ్ళయి ఆరుమాసాలేఅయింది. అప్పట్నుంచీ రాధ అక్కయ్య దగ్గరే వుంటూంది. రావుకి, శ్రీహరికి, నాకూ ఏలాంటి బంధుత్వమూ లేదు. కాని యీ బంధుత్వాలకతీతమయినట్టి పవిత్రమయిన మైత్రి మా ముగ్గుర్నీ అట్టే బంధించి వేసింది. మావి విభిన్న ప్రకృతులు. ఏ విషయంలోనూ మా ముగ్గురికీ ఏకాభిప్రాయం కుదరదు. ఓ అందమయిన ఉద్యానవనం చూడగానే రావు దాన్లోకి ప్రవేశించకుండా బయటే కారులో కూర్చుని ఆ వుద్యానవనంలోకి వచ్చేపోయే యువకజంటల్ని చూస్తూ సిగరెట్లు కాల్చేస్తూ కాలం గడిపేస్తాడు. నాకుమాత్రం ఆ తోటలోకి పోయి తిరగాలనీ, ఆ పుష్పాలు మానవాళికి వుచితంగా సమర్పించే సౌరభాన్ని తనివిదీర అనుభవించాలని వుంటుంది.

శ్రీహరి మా ఇద్దరికంటే విభిన్నుడు. "అసలీ వుద్యానవనమే నిరుపయోగం. ఇంత స్థలంలో యిలాంటి పూలమొక్కల్ని నాటి కాపాడ్డం శుద్ధ వేస్టు! అంతకంటే ఫలవృక్షాలను పెంచివుంటే దేశ ఆర్థికోన్నతి కయినా సాయపడి వుండేవి" అని ఘంటాపథముగా చెప్పేస్తాడు. ప్రతి విషయాన్నీ మేము పరిశీలించే కోణాలు వేరు! అలాంటి వాళ్ళకి ఎలా యీ మైత్రి స్థిరపడిందో ఆ భగవంతుడికే తెలియాలి!

జీపు ఎన్నో మలుపులు తిరుగుతోంది. మరి కొంతసేపట్లో సంజచీకట్లు వ్యాపిస్తాయి. జీపు పోయిపోయి ఓ చిన్న గేటుముందు ఆగిపోయింది. అది పల్లె కాదు. అక్కడేవీ ఇళ్ళు లేవు. రోడ్డుప్రక్కనే పాడుబడ్డకంచె. కంచె




## వృత్తి ఎన్నుకొనుటకు సాంకేతిక పుస్తకములు

ఎలక్ట్రిక్ & రేడియో గైడ్: ఎలెక్ట్రిసిటీ లేకుండా పనిచేయు రేడియో రు15/-కే ఇంటియందు తయారుచేసికొను నేర్పు పూర్తి వివరముల పుస్తకము. రేడియో రిపేర్లు, ఇంటివైరింగు ఇతర ఎలెక్ట్రికల్ మెకానిజము నేర్చుకొనవచ్చును (177 బొమ్మలున్నవి) ఇది ఔత్సాహికులు ఒక చిన్న వర్క్‌షాపు నడుప వీలుగా రేడియో, ఎలెక్ట్రికల్ పనులపై వివరముగల పుస్తకము రు 6. కాటేజి ఇండస్ట్రీ గైడ్: సిరా, పంచదార, ఎలెక్ట్రికల్ పరికరములు, క్రీడాసామగ్రి, బొమ్మలు, ప్లాస్టిక్ సామగ్రి వగైరా 50 రకములైన లఘుపరిశ్రమలు ఇంటివద్దనే కొద్దిధనంతో సులభంగా ప్రారంభించుటకు బొమ్మలతో వివరించు పుస్తకం వెల రు 8-50. డ్రాయింగు పెయింటింగు పుస్తకం రు 4-50. కటింగు, టెయిలరింగు పుస్తకము రు 4. ఫోటోగ్రఫీ ఆర్టు రు 3. సబ్బు తయారుచేయు పుస్తకం రు 4. మోటారు మెకానిక్ టీచరు 4-50. వి. పి. పి. చార్జిలు ఆర్డరుకు రు 1/- అదనం. ఇంగ్లీషులోనే వ్రాయవలెను:

SULEKHA BOOK DEPOT (A. P.) Phapala, ALIGARH.

## హ్యూలెట్స్ మిక్శ్చర్

**అజీర్ణాన్ని నివారించి భోజనానంతరం**
**కలిగే కడుపు నొప్పిని**
**పూర్తిగా పోగొడుతుంది**
కులాసాగా కాలం గడపడానికి తోడ్పడుతుంది




కడుపులో మంట పుట్టించే అమ్లముల నుండి రక్షించి కడుపు నొప్పిని అతి శీఘ్రంగా తగ్గిస్తుంది. ప్రపంచమంతటా 80 ఏళ్ళ బట్టి డాక్టర్లు సిఫారసు చేస్తున్నారు.

పిల్లలకు: పిల్లల కడుపునొప్పులకు కూడా హ్యూలెట్స్ మిక్శ్చర్ దివ్యంగా పనిచేస్తుంది.

అజీర్ణ విరేచనాలకు నల్లమందు కలిపిన హ్యూలెట్స్ మిక్శ్చర్ వాడండి.

సి. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్
నైనియప్పనాయక్ స్ట్రీట్, మద్రాసు-3

IWT-CIH-1128

## స్వీకారం

లోపల మామిడిచెట్లు గుబురుగా వున్నాయి.

రావు జీపు దిగుతూ 'దిగండి' అన్నాడు.

చిన్న గేటు తలుపు తెరుచుకు లోపలికి పోయాం. ఆ తోటలో ఓ కాటేజిముందు ఏవేవో తీగలు అల్లుకున్నాయి. రావు బాగా పరిచయమున్నవాడికి మల్లే నడిచాడు కాటేజ్‌లోకి. లోపల ఎవరూ వున్న అలికిడి లేదు.

"మళ్ళీ చీకటి పడిపోతుంది. అలా తోటంతా తిరిగివస్తాం పదండి" అన్నాడు రావు. రాధ గంతులువేసింది. నళిని గలగల నవ్వింది.

తోటంతా తిప్పాడు రావు. బావిదగ్గరకు తీసుకెళ్లారు. బావిచుట్టూ రకరకాల చెట్లు ఏపుగా పెరిగివున్నాయి. కీచురాళ్ల ధ్వని అప్పుడే ప్రారంభమైంది. ఆ మసకసంజలో మలిన హస్తాల కడుక్కుంటూ కనిపించాడు ఓ మనిషి. ప్రక్కనే సోపు చేతిలో పట్టుకు నిల్చునివుంది ఓ అమ్మాయి.

"నమస్కారమండీ-ఈసారి చాలామంది చుట్టాల్ని తీసుకొచ్చాను" అని గట్టిగా అన్నాడు రావు.

"ఓహో నువ్వా రావూ! ఇంతకీ యీసారైనా అమ్మాయినితీసుకొచ్చావా?" అన్నారు ఆయన.

"ఆహా లేకుంటే మీరు నన్ను అడుగెట్ట నివ్వనన్నారుగా" అన్నాడు రావు.

అందరం కాటేజ్ వైపు నడిచాం. లోపల దీపాలు వెలిగాయి. నాకాశ్చర్యం వేసింది. ఈ అడివికికూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేసేంత అభివృద్ధిలోకి పోయిందా మన దేశం!

రావు మాతో చెప్పాడు. "ఈయనే భానుప్రసాద్ గారు. నన్ను ఆదరించి ప్రేమించగల మిత్రుడు. మా యిరువురికీ వయోభేదమున్నా ఆయనకు నా యందుండే ప్రీతియత అపారము."

"ఈమేనండీ నళిని నా భార్య. ఈమెను గురించిన పూర్తి వివరాలు మీకు ముందే చెప్పేశాను. ఈ అమ్మాయి రాధ. నా మరదలు. చాలా కొంటెపిల్ల. ప్రకృతంతా సౌందర్యమయం అంటుంది. వీడు-శ్రీహరి. నా యిద్దరు మిత్రుల్లో ఒకడు. సిసలైన ప్రభుత్వోద్యోగి. ప్రస్తుతం వీడిఅభిమాన విషయం పంచవర్ష ప్రణాళికలు" అన్నాడు రావు శ్రీహరిని చూపుతూ.

"వీడు రమణ. పూర్తిపేరు రమణమూర్తి లెండి. వీడూ ప్రభుత్వోద్యోగే, జీవితాన్ని ఆడంబరంగా గడపాలని కలలు గంటాడు. అమ్మా అబ్బా చూపిన పిల్లలందర్నీ పెళ్ళాడనని మొండికేశాడు. మంచి రచయితగా పేరు

పొందాడు. శుద్ధ బ్రహ్మచారి."

పరిచయాలు ముగించాడు రావు. కాని యిదంతా వింటూ అలా గోడవైపు నిలబడి వున్న మరో బొమ్మనుమాత్రం మా రావు పరిచయం చెయ్యలేదు. మా అందరి తలపులు ఆమెమీదే వున్నాయి. నేను ఆమెవైపే చూస్తూ అలా నిల్చుండిపోయాను. తెల్లటి శరీరచ్ఛాయ ఆమెది. "అసలు ఆ గదిలో యింత వెలుగుంటేందు క్కారణం ఒక్క ట్యూబులైటే కాదు—ఆ అమ్మాయి గూడా"—అన్నా అది అతిశయోక్తి కాబోదు. నీలిరంగు పావడామీద ఆకుపచ్చ పైట ధరించింది. రక్తవర్ణము మీద సన్నటి సరిగ గీరలు గల జాకెట్టు వేసుకుంది. వదులుగా వేసుకున్న జడ పిరుదులు తాకుతూ వ్రేలాడుతూంది. నొసట దిద్దుకున్న సింధూర వర్ణపుబొట్టు ఎంతో శోభనిస్తూంది. అక్కడ వేరే మనుషులున్నారన్న విషయాన్ని గూడా విస్మరించి అలాగే చూస్తూ వుండిపోయాను. ఇదంతా రావు చూచాడేమో!

"ఈ అమ్మాయి మన భానూప్రసాద్ గారి ఏకైకపుత్రిక—సంధ్య. అమ్మాయ్ సంధ్యా! వీళ్ళంతా కొత్తవాళ్ళు గాదమ్మా! నేను నా సంభాషణల్లో అప్పుడప్పుడూ వీళ్ళ సందర్భ్న గూర్చి నీకు చెప్పే వున్నాను. నీవు ఎంత అభిమానించే రచయిత ఇదుగో రమణ!

ఆమె నావంక చూచింది. ఆమె నేత్రాలు మిలమిల మెరిసాయి. పెదవులు కొద్దిగా విప్పుకున్నాయి. ముత్యాల సరాల్లాంటి పలువరుస నాకగుపించింది. నా హృదయంలో వెయి విద్యుద్దీపాలు ఒకదాని తర్వాతే మరొకటి వెలుగుతూ వుండిపోయినయి.

నమస్తే అంది సంధ్య తన సుకుమార హస్తాలు జోడించి.

* * *

సంధ్య లోపలికెళ్లి వంటమనిషికి పనులు పురమాయిస్తోంది. భానూప్రసాద్ గారితో శ్రీహరి తోటపెంపకాన్ని గూర్చి, మూడో పంచవర్ష ప్రణాళికనుగూర్చి చర్చిస్తున్నాడు. రావు, నళిని, రాధ కబుర్లలో పడిపోయారు. కాసేపటికి సంధ్యగూడా వచ్చి వాళ్ళతో కలిసింది.

కుర్చీలోంచి తిన్నగా ప్రక్కగదిలోకి వెళ్లాను. ఆగదిలో ఆరు బీరువాలున్నాయి. వాటినిండా పుస్తకాలు చక్కగా అమర్చి వున్నాయి. నాలుగుబీరువాలు ఆంగ్ల వాఙ్మయంతో నిండిపోయాయి. ఒక పుస్తకం తీశాను. అది చాలా పాతది. పేజీలన్నీ గోధుమవర్ణంలోకి తిరిగిపోయాయి. మొదటి పేజీపైన "భానూప్రసాద్ ఎం. ఎ." అని వ్రాసివుంది. పుస్తకంలో అక్కడక్కడా పెట్టిన పెన్సిల్ గుర్తులు, ఏవేవో వ్రాతలూ, ఆయన వాటిని ఎంత క్షుణ్ణంగా చదివాడో తెలుపుతున్నాయి.

గది తలుపులు తెరచుకుని భానూప్రసాద్ గారు లోపలికివచ్చారు. బాగా బట్టతల ఏర్పడింది. నోట్లో పళ్లుగూడా చాలవరకు రాలిపోయాయి. క్రింది పలువరుసలో మధ్యగా ఓపన్ను పెద్దదిగావుండి పైకివచ్చి వుంది. ఆయన మాట్లాడుతూంటే ఆపన్ను బాగా కదులుతూంది. ఆపన్నును చూస్తుంటే ఎవరికైనా దాన్ని ఏ తుకారైనా పట్టి లాగివేయాలనిపించక మానదు.

"ఏవిటీ! పుస్తకాలు చూస్తున్నావా నాయనా! అవి యీనాటివికావు. మీకు కోరే ఆధునిక వాఙ్మయం నావద్ద లేదు." అన్నారాయన.

"అయితేమాత్రమేమండీ ఏ గ్రంథాలయంలోనూ దొరకనివి మీవద్ద వున్నాయి." అన్నాను యింకా పుస్తకాలు చూస్తూ.

"ఏమిటో-నాకే పిచ్చి ఎక్కువ. అన్నీ వేదాంత గ్రంథాలే!"


"మీరేమైనా వ్రాశారా?"

"ఇంకా ఏమీలేదు. కాని ఓ ఉద్గ్రంథం రచించాలని ఎన్నో రోజులనుంచీ అనుకుంటున్నాను. దానికి కావలసిన విషయాలన్నీ సేకరించాను. దీన్ని రచించేందుకు ఓ ముఖ్య కారణం వుంది. ఈతోటా, యీ ఆస్తి అంతా నాదికాదు. నాభార్య చనిపోతూ ఓ కోరిక కోరింది. దాని ప్రకారం యీ తోటలో ఓ క్షయ ఆసుపత్రి కట్టించాలి. నాసర్వ ఆస్తులూ ఆ ఆసుపత్రికి యిచ్చివేయాలి. కాని నా భార్య చనిపోతూ ఓ బంధాన్ని మిగిల్చిపోయింది. ఆ బంధమే సంధ్య. బ్రతుకుమీద రోసి ప్రపంచానికి దూరంగా యిలా నట్టడవిలో నిలబడిపోయాను. ఇన్నాళ్ళూ నా రక్తమాంసాలు ధారవోసి సంధ్యనూ, యీ తోటనూ పెంచాను. అమ్మాయికి యుక్తవయస్సు వచ్చింది. ఆమె వోయింటి దాన్ని చెయ్యాలి. ఈ గ్రంథం రచించి దాన్లో వచ్చే ప్రతిపైసాను ఆమెకే యిస్తాను. నాలాంటి తండ్రికి పుత్రికయినందుకు ఆమె గర్వించేలా చేస్తాను. నాకొచ్చే కీర్తి ప్రతిష్ఠలను ఆ మాతృవిహీనకు వరకట్నంగా యిస్తాను" ఆవేశంగా చెప్పుకుపోతున్నారు భానూప్రసాద్ గారు. ఆయన ముఖం ఎర్రగా అయిపోయింది. కళ్ళు ఏదో లోకంలో సంచరిస్తున్నట్టున్నాయి. అనుకోకుండా నా కళ్లలో నీళ్లు తిరిగినయి.

నన్ను చూడంగానే భానూప్రసాద్ గారు తలవంచుకుని "పోదాం రా నాయనా. వాళ్ళంతా కాచుకూర్చున్నారేమో" అంటూ నా చెయ్యి పట్టుకు తీసికెడుతూ మీదితువ్వాలతో కళ్ళు తుడుచుకున్నాడు.

భోజనాల కూర్చున్నాం. భోజనం చేస్తూన్నంత సేపూ భానూ ప్రసాద్ గారి మాటలే నాచెవుల్లో మారుమ్రోగుతున్నాయి. ఈ దేశంలో ఓ పుస్తకంమీద వచ్చే ఆదా



జామ్-బక్
పాదముల వాపు నొప్పి శమనపర్చి నివారించును
కాళ్లవాపులు, వ్రణములు, కురుపులు, కాలినపుండ్లు విషగాయములు, జామ్-బక్ గొప్ప చర్మ ఆయింట్మెంటుతో త్వరలో మానును. జామ్-బక్ చర్మములోకి పోయి, గుణమిచ్చే ఔషధము దీనిలో జంతు క్రొవ్వులు నూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.
Zam-Buk
జామ్-బక్
మూలికా బామ్

అది మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును.
సి.ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.
సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ,
89, నైనప్పనాయకన్ వీధి, మద్రాసు-1



సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యముగా సంతానవంతులుగ చేయును. అన్నిచోట్ల దొరకును. సీసా 2-8-0
కృష్ణాలేబరేటరి బెజవాడ

యంతో కూతురికి పెళ్ళి చేయాలని భావించిన భానూ ప్రసాద్ గారు ఎంత అమాయకుడో గదా అనిపించింది!

భోజనాలయింతర్వాత నేనూ, రావూ, శ్రీహరీ అలా రోడ్డుమీది కెళ్ళాం సిగరెట్లు కాల్చుకునేందుకు. ఆనాటి పూర్ణచంద్రుడు తనశక్తినంతా కూడ దీసుకుని ప్రపంచానికి చల్లని వెన్నెల ప్రసాదిస్తున్నాడు. రోడ్డువారన గుబురుగా పెరిగిన చెట్లు సంతోషంతో తలలు వూపుతున్నాయి. వాటి ఆకులసందున మిణుగురు పురుగులు దాగుడు మూత లాడుకుంటున్నాయి. వీటికి నేపథ్య సంగీతంలా కీచురాళ్ళు రొద చేస్తున్నాయి.

సిగరెట్టు ముట్టించాడు రావు. "వినండ్రా - బ్రదర్స్ - ఈ భానూ ప్రసాద్ గారి కుటుంబానికి సంబంధించిన గాధ ఒకటుంది. ఈయన భార్య రెండేళ్ళు దుర్భరమైన క్షయ వ్యాధితో బాధపడింది. కొన్నాళ్ళకి ఆ ఇల్లాలి క్షయవ్యాధి నిర్మూలమై పోయింది. అయితే దానికి మందు ఆమె ప్రాణం! ఆమె జ్ఞాపకార్థం సంధ్య అనే ఓ పసిగుడ్డు భానూప్రసాద్ గారి చేతులలో మిగిలిపోయింది. ఆవిడ తల్లి గూడా క్షయ వ్యాధితోనే పోయిందట. ఆమె చనిపోయేప్పుడు భర్తని ఓ కోరిక కోరింది. ఈ తోటలో ఒక క్షయాసుపత్రిని కట్టించి తన సర్వ ఆస్తులనీ ఆ ఆసుపత్రిపరం చేసేయాలి. ఇదీ కోరిక. అంతిమ ఘడియలలో ఆ ఇల్లాలు పడ్డ వేదన ఆమె నిలా కోరేట్టుచేసింది. ఆ బాధలో ఆమె ఒక్కగా నొక్క బిడ్డను గూర్చి గూడా ఆలోచించకుండా యిలాంటి కోరిక కోరింది అంతే భానూ ప్రసాద్ గారు ఆజీవి కోరిక నెరవేర్చడానికి తాను అహరహమూ కృషి చేస్తానని మాటిచ్చేశాడు— ఇప్పుడు సంధ్యకు యుక్తవయస్సు వచ్చింది. ఆమె తల్లిలేనిపిల్ల, ఆస్తి పాస్తులులేనిపిల్ల మాత్రమే అయితే పరవాలేదు. ఆమె వివాహానికి మరో అడ్డంకి వచ్చింది. అమ్మ, అమ్మమ్మ క్షయవ్యాధికే బలై పోయారు. ఇక యీ అమ్మాయి మాత్రం ఆ వ్యాధితో నే మరణించదని గ్యారంటీ ఏమిటి? పిల్లను చూచుకోడానికి వచ్చినవాళ్ళు పెదవి విరచి వెళ్లేవారు ఇప్పుడు భానూ ప్రసాద్ గారికి మనశ్శాంతిలేదు. సంధ్య హృదయభారం తగ్గించడానికి ఎవరికి శక్యంగాదు. సంధ్య అభాగ్యజీవి!

"శ్రీహరీ! నీవు నామిత్రుడివి. బుద్ధిమంతుడివి. ఎందుకో మొట్టమొదటిసారి నేను సంధ్యను చూడంగానే ఆమె ప్రక్కన నీవుంటే బాగుంటుందనిపించింది. ఇది నా కోరిక. నీవు నామాట కాదనవని నాకు తెలుసు. అయినా నీ అభిప్రాయం కనుక్కొనిగాని వాళ్ళకి మాటివ్వదలచుకోలేదు." — రావు సిగరెట్టు రోడ్డువార గుంటలోకి విసరి మరోటి ముట్టించాడు.

# శ్రీ స్వీకారం

పుచ్చపువ్వులాంటి వెన్నెట్లో శ్రీహరి ముఖం చూస్తుంటే నాకెందుకో భయం వేసింది. వాడెందుకో కొద్దిగా వణుకుతున్నాడు. కళ్లు కాంతివంతంగా లేవు. ఎవరో ఆప్తుని మరణవార్త విన్న వాడిలా అయిపోతున్నాడు. ఒక్కసారి పెదిములు బిగించాడు. కుడి పిడికిలిబిగించాడు. మరోసారి గట్టిగా నిట్టూర్చాడు. కాని రావు యివేవీ గమనించే స్థితిలో ఎప్పుడూ వుండడు!

"ఇది నీ స్వవిషయం. నానిర్బంధం ఏమీ వుండదు. సంధ్య కాలేజీలో చదవకున్నా ఒక పట్టభద్రురాలిని మించిన విజ్ఞానమూ, సంస్కారమూ గల యువతి ఆమెను ఓ పరిపూర్ణయువతిగా తీర్చిదిద్దారు వాళ్ళ నాన్న- నీ అభిప్రాయం నాకు యిప్పుడే చెప్పక్కర్లేదు. రాత్రి అంతా ఆలోచించుకో - ఇక వెడదాం పదండి" అంటూ లోపలికి దారి తీశాడు.

ఆ తర్వాత ఎవరితోనూ శ్రీహరి మాట్లాడలేదు. ఏవో ఆలోచనల్లో మునిగి పోయాడు. పనివాడు అందరికీ పక్కలు పరిచాడు. నళినీ, రావు ముందుగదిలో పడుకున్నారు. నేనూ, శ్రీహరీ వరండాలో పడుకున్నాము. రాధ సంధ్యతో లోపలపడుకుంది. వరాండా ముందు మల్లెపందిరిమీంచి వచ్చే సువాసనలు బాగా మత్తెక్కిస్తున్నాయి.

శ్రీహరి దిగ్గున లేచాడు. "ఒరేయ్ ఇంటికెళ్దాంరా" అన్నాడు.

"ఇప్పుడా-యీ అర్ధరాత్రిలోనా?"

"ఇప్పుడే-యీ అర్ధరాత్రిలోనే!"

కొడుకు:-నాన్నా! నాకొక రూపాయి కావాలి!

తండ్రి:-ఎందుకురా? సినిమాకేమిటి!

కొడుకు:-అవును నాన్నా! నేను సినిమా అంటే పడి చస్తాను!

తండ్రి:-అమ్మో; అంతపని చేయకు, నేను ఇంకెప్పుడు 'సినిమా' అని అననులే!

లంకా అప్పారావు (విశాఖపట్నం)

"సరే-రావుతో చెప్పు."

రావు లేచివచ్చాడు. "ఇప్పుడు ప్రయాణమేమిటిరా? పడుకోక" అన్నాడు విసుగ్గా.

"లేదు. వెళ్ళాలి నాకెం యీ పరిసరాలు నచ్చలేదు. ఈ క్షణంలో బయల్దేరాలి."

"అదేమిట్రా. ఇలావున్నపళాన బయలేరితే ఆయనేమనుకుంటారు? బుద్ధుండొద్దూ!"

"సరే. మీ రుండండి. నేను జీపు తీసుకెడతాను. తెల్లారే టప్పటికి మళ్ళీ డ్రైవరుతో జీపు పంపుతాను." అన్నాడు శ్రీహరి.

"సరే వెళ్లు. కానీ ఓ విషయం. ఇప్పుడు నీవు వెళ్ళడం మా కెవ్వరికీ యిష్టం లేదు. ఈ ట్రిప్పును సుఖాంతం చేయడం నీకు యిష్టం లేదల్లేవుంది."

అప్పటికే శ్రీహరి జీపులో కూర్చున్నాడు. జీపు స్టార్టయింది.

అది తన అరవై వేలమంది భార్యలమధ్య నిల్చుని నృత్యమాడే శ్రీకృష్ణుడిలా రోడ్డు రెండంచుల్నీ ముద్దెట్టుకుంటూ వంకరటింకరగా కదలిపోయింది! ఆ సమయంలో వెనకాల కిటికీలోంచి ఓ స్త్రీ ఆకారం చీకటిలో కదిలి జీపు వెళ్ళే దిశకేసి ఆత్రుతగా చూట్టం నాకు గోచరించింది. ఆ తర్వాత సన్నని నిట్టూర్పు వినిపించింది. శరవేగంతో వెళ్ళి పోయింది జీపు!

నా కారాత్రి నిద్రపట్టలేదు. గోడగడియారం రెండు కొట్టింది. బయట భూమాత మీద మల్లెపూలు పరుచుకొని నిద్రపోతున్నట్టు వెన్నెల కాస్తూంది. సిగరెట్టుముటించుకుని అలా మామిడి చెట్లవేపు వెళ్ళాను. నిండుగా కాయలు వ్రేలాడుతున్న ఓ గున్న మామిడిచెట్టు గుంభనంగా గర్భిణీ స్త్రీలా వుంది. ఆ చెట్టు ప్రక్కనే వున్న రాతి బండపై కూర్చునివుంది ఓ స్త్రీమూర్తి. నాకాశ్చర్యమేసింది. ఆ వెన్నెల వెలుగులో ఆమె ఆ బండమీద కూర్చుని కుడికాలి బొటనవ్రేలితో నేలమీద గీతలు గీస్తూంది. ఆమె నేత్రాల్లోనుంచి కన్నీటిబొట్లు రాలుతున్నట్టు నేను పసిగట్టాను. ఆమె సంధ్య!

"ఏమిడండీ-ఏడుస్తున్నారా?"

"అబ్బే లేదండీ" అంది తడబడుతూ.

"మీరు చెప్పకున్నా మీ కన్నీరు నాకు కనిపించాయి లెండి. అయినా పిట్టలన్నీ గూళ్ళలో సర్దుకున్న యీ అర్ధరాత్రివేళ ఒంటరిగా కూర్చుని దుఃఖించాల్సిన అవసరం ఏ మొచ్చింది చెప్పండి నేను మీకేమీ సహాయభూతుడ్ని కాలేకపోయినా కనీసం నా సానుభూతి నైనా మీపై చూపే అదృష్టం నాకు దక్కించండి." అన్నాను.

ఆమె మౌనంగా తలవంచు కూర్చుంది.

"అంత చెప్పగూడని విషయమా?"

"చెప్పగూడని విషయా లేమున్నాయండీ నాకు! నేను మా నాన్నకు భారమైపోతున్నాను. ఆయననన్ను ఇన్నాళ్ళూ గుండెల్లో

పెట్టుకు కొపాడాగు. దానికి ప్రతిఫలంగా నేను యిప్పుడు ఆయన హృదయంలో ముల్లులా అయిపోతున్నానేమో అనిపిస్తూంది.

"అలా ఎందుకనుకుంటున్నారు?"

"ఒక్కొక్కరోజు ఆయన కలవరింతలు వింటూంటే నాకు గట్టిగా ఏడ్వేయాలని పిస్తుంది. అలాంటప్పుడు యిలా యీ బండ మీద కూర్చుని ఏడుస్తాను."

"ఆయన ఏమని కలవరిస్తారు?"

ఆమె భారంగా నిట్టూర్చింది—

"మనవడ్ని చేతుల్లోకి తీసుకుని ఆడిస్తున్నట్టు, ముద్దాడుతున్నట్టు కలవరిస్తారు" అంది ఆవేదనగా. మరుక్షణంలో—పిల్ల తెమ్మెర పోకి చంచలించే చిగురుటాకులా సిగ్గుపడిపోయింది.

చిగునవ్వు నా పెదిమలవరకూ ప్రాకి రూయమైంది.

నా మనస్సులో ఏవేవో వూహాలు తీగల్లా సాగినయి. నేనూ మా తలిదండ్రులకు ఏకైక సంతానాన్ని! మా నాన్న నన్ను పెళ్ళి చేసుకోమని పోరుపెట్టని నిమిషం వుండదు. ఆయనకు ఓ మనవణ్ణి ఎత్తుకోవాలన్న ఆశ బలంగా వుంది. అయితే మా నాన్న మనవడూ, భవానీ ప్రసాద్ గారి మనవడూ ఒక్కడే ఎందుకు కాకూడదూ! అన్న వూహా నా మదిలో మెదిలింది.

తక్షణం మూర్తీభవించిన శోకదేవతలా వున్న సంధ్యను నా చేతుల్లోకి తీసుకుని

## స్వైరం

గాముగా ఓదార్చాలనిపించి అటుచూచాను. కాని అక్కడ సంధ్య లేదు. తెల్లగా, నున్నగా వున్న బండ వెలవెలబోతూ కనిపించింది.

ఓ నిట్టూర్పు విడిచి కాళ్ళీడ్చుకుంటూ పడక చేరి శేషరాత్రిని గడిపేందు కుపక్రమించాను. ఎంత ప్రయత్నించినా నిద్ర రావడం లేదు. శ్రీహరి ఎందుకు వెళ్ళిపోయినట్టు? బహుశా సంధ్యను పెళ్ళాడ్డం వాడికిష్టం లేదు కాబోలు! కాబోలేమిటి! నిజమే! మృత్యు వ్యాధంటే చేతులా ఆహ్వానించగల ధైర్యమెవరికుంది? అసలు శ్రీహరి విషయం నాకు బాగా తెలుసు. ఆదర్శాల పేరుతో కష్టాలను కొని తెచ్చుకు నేవ్యక్తి గాడు అతడు. అలాంటి వాడిమీద రావు ఎందుకు కొండంత ఆశపెట్టుకున్నాడో అర్ధం గాకుండా వుంది. ఇంతకీ సంధ్య జీవితం ఎలాంటి మలుపులు తిరగబోతోందో!!

రాత్రంతా నిద్రలేకపోవడంతో ప్రొద్దున్నే మెలుకువ రాలేదు. బయట ఏదో గోలగా వుంది. ఎవరో భవానీ ప్రసాద్ గారిని గొంతెత్తి అరుస్తున్నారు. నేను లేచి కూర్చున్నాను. భవానీ ప్రసాద్ గారు గబగబా వెళ్ళి గేటు తీశారు. బయట రెండెద్దుల బండి వుండి. నలుగురు మనుష్యులు గేటువద్ద నిల్చున్నారు.

"బాబయ్యా! ఈడినుంచి రెండో మైల్లో రాత్రి ఎప్పుడో ఓ కారు బోల్తాకొట్టేసిందండి. ఓ మనిషి రోడ్డువార గుంటలో పడివుండినాడండి. ప్రాణం యింకా పోలా! అయితే తెలివిలేదు. అందుకని యీడ కేసుకొచ్చాం." అన్నాడు ఒకడు.

బండిలోంచి ఓ శరీరాన్ని దించుకొచ్చారు. ముఖం కనిపించకుండా పైన దుప్పటి కప్పారు. దుప్పటినిండా రక్తపు మరక లున్నాయి. ఆ శరీరాన్ని మంచంమీదకి చేరవేసేప్పటికి రావూ, నళినీ, రాధ, సంధ్య—అందరూ పరుగెత్తుకొచ్చారు.

దుప్పటి తొలగించబడింది!

అతనెవ్వరో కాదు. శ్రీహరి!


"శ్రీ హరీ"–గట్టిగా అరిచి మీద వాలాడు రావు. నుదుగు, వీపు, చేతులు, మోకాళ్ళు రక్తసిక్తాలయ్యాయి. వంటి మీద అక్కడక్కడా ముళ్ళు గుచ్చుకున్నాయి. నళినీ, భవానీప్రసాద్ అతనికి పరిచర్యలు చేస్తున్నారు. శ్రీహరికి తలవైపున నిలబడ్డ రాధ వైపు చూచాను. ఆమె తదేకంగా శ్రీ హరి ముఖం కేసి చూస్తూ చెమర్చిన కళ్ళను పైట కొంగుతో తుడుచుకుంటూంది.

"జీపు ఎలావుందో చూచి వస్తాను. సరైన కండిషన్లో వుంటే వీడ్ని యిప్పుడే హాస్పిటలుకు వేసుకుపోతాం." అని రావు బయ


శబ్దగ్రహణంలో విశేష పురోగతి



మెట్జ్ రేడియో


Model-210 KWK-W
Price Rs. 540/–Plus taxes

ప్రింటెడ్ సర్క్యూట్‌తో

- గిల్టు అలంకరణములతో అందమైన వెనీర్డ్ పెట్టె
- ఆరు కొత్త ట్యూబులతో హైసెన్సిటివిటీ సెలక్టివిటీ
- అయిదు స్ప్రెడ్ బ్యాండ్స్
- ఫ్యాన్‌షేప్ ట్యూనింగ్ ఇండికేటర్ వ్యాపార ఫోగట్టాలు కోరబడుచున్నవి.

హై-ఫై. రిప్రొడక్షను కితో ప్రసిద్ధి కనుగుణముగా రూపొందింపబడినది.

పశ్చిమ జర్మనీ సహకారముతో

ఇండియాలో తయారుచేయబడినది.

Sole Distributors METRO MUSICS
543—Kalbadevi Road, Bombay-2. GRAM. METMUSICS

తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
హిందుస్థాన్ ఏజన్సీస్, 24/225 ఏ, దానవాయిపేట, రాజమండ్రి.
కృష్ణాజిల్లాకు డిస్ట్రిబ్యూటర్లు:
ఆంధ్ర ఎలక్ట్రిక్ హౌస్, పార్కురోడ్, విజయవాడ-1.

ల్దేరాడు. అది నడక గాదు. పందెపు పరుగు లాంటిదే!

అరగంటలో జీపు శబ్దం వినిపించింది. పై భాగాలన్నీ వికృతంగా మారినా జీపు ప్రయాణానికి ఉపయుక్తంగానే వుంది. శ్రీహరిని జీపులో పడుకోబెట్టాం.

బయలుదేరేముందు నాకు ఒక్కసారి సంధ్యను చూడాలనిపించింది. ఆమె లైబ్రరీ గదిలో కూర్చునివుంది.

“వెళ్ళొస్తానండీ” అన్నాను.

ఆమె కుర్చీలోంచి లేస్తూ “జ్ఞాపకం వుంచండి. తరచూ కనిపిస్తూంటారుగా?...” అంటూ నమస్కరించింది.

“భగవంతుడు చల్లగా చూస్తే—నిత్యం మీ కళ్ళ ఎదుటే వుంటాను...” అంటూ అక్కణ్ణుంచి కదిలి, చివాలున వెనుదిరిగాను.

“వెళ్ళేముందు మిమ్మల్ని ఒక్కమాట అడిగేందుకు సాహసిస్తున్నాను, క్షమిస్తారా.”

“అడగండి.”

“ఇంతవరకూ మీ రెవ్వరినైనా ప్రేమిస్తున్నారా?”

“అంటే.”

“ఎప్పుడూ మీ సాన్నిధ్యంలో ఓ వ్యక్తి వుండాలని కోరుకుంటున్నారా?”

“ఆఁ.”

“ఆ వ్యక్తి ఎవరో...”

“మా నాన్న.”

రాబోయే నవ్వును ఆపుకోగలిగాను.

“మీ నాన్న గాక మరో వ్యక్తి! మిమ్మల్ని చేరదీసి, లాలించి, నవ్వించి, కవ్వించి, సుఖదుఃఖాలను మీతో పంచుకుంటూ, మిమ్మల్ని ఆనందంలో ముంచెత్తగల వ్యక్తి మీకు ఎదురుగా వుండాలని మీ కెప్పుడూ అనిపించలేదూ?”

“ఈ క్షణం వరకూ లేదు. ఇప్పుడిప్పుడే అలాంటి అభిప్రాయం కలుగుతూ వుందేమో నేను చెప్పలేను.”

“సరే. అయితే వెళ్ళొస్తాను సంధ్యగారూ” బరువుగా అడుగులు వేసుకొంటూ వెళ్ళాను. నా వెనకాల్నుంచి ఓ వేడి నిట్టూర్పు నాకు వినిపించకపోలేదు.

* * *

పదిహేను రోజుల తర్వాత శ్రీహరిని హాస్పిటలునుంచి యింటికి తీసుకు వచ్చారు. దూరానవుండే ముసలి తల్లిదండ్రులు బెంబేలు పడిపోతారేమోనని వాళ్ళకీ విషయం తెలుపనే లేదు. ఆ పదిహేనురోజులూ రాధ శ్రీహరిని కంటికి రెప్పలా కాపాడింది. ఆమె చేసిన సేవతోనే శ్రీహరి కోలుకున్నాడనీ, తను చేసిన ఇంజక్షన్లూ, వాడిన మందులూ ఆమె సేవతో సమానంగావని డాక్టరు చెబుతుంటే రాధ సిగ్గుతో తల వాల్చేసింది.

ఆ మర్నాడు మా కందరికీ రావు యింట్లో విందు. ప్రత్యేకంగా అతిథు లెవ్వరూ లేరు నేనూ శ్రీహరీ తప్ప! ఆ విందుకుచేసిన ప్రతి పదార్థంపైనా శ్రీహరి దండయాత్ర చేశాడు. స్పెషల్‌గా తయారైన వంటకాలన్నీ తెగ మెచ్చుకుంటూ ఆరగించసాగాడు. పదిహేను రోజులుగా హాస్పిటల్లో తన జిహ్వ చచ్చిపోయిందన్నాడు. “ఈ స్పెషల్ వంటలేమిట్రా — మీ మొహం. ఆవకాయ వడ్డించనేలేదే! గోంగూర ఏదీ! పులిహోర చెయ్యనేలేదానళినిగారూ!” అంటూ వాడు వేరే లోకాల్ని పూర్తిగా విస్మరించాడు. రాధ చిరునవ్వుతో తృప్తిగా అతను కోరినవన్నీ వడ్డించసాగింది. నేను యిన్నాళ్ళూ శ్రీహరి యింతటి భోజనప్రియుడన్న విషయం గమనించనేలేదు.

“ఏమిట్రోయ్! ఘటోత్కచా! కడుపులో కాస్త స్థలం వుండనీరా! తర్వాత అరటిపళ్ళుగూడా తినాలిట” అన్నాడు రావు.

“అహా! దానికేం లోటులేరా! అసలు నాది పాము కడుపు. నీకు తెలుసో లేదో!” అంటూ గట్టిగా నవ్వసాగాడు.

* * *

ఓ ఉదయాన నా గదిలో కిటికీలోంచి పులకరించే ప్రకృతిని చూస్తూ కూర్చుని, ఓవో మధురోహాల్లో మునిగి తేలుతున్నాను...ఇక కొన్నాళ్లలో నా జీవితం పరిమళించబోతోంది...భవానీ ప్రసాద్ గారు చాలా కాలంగా ఓ పూలతోటను పెంచుతున్నారు. అయినా అతనికి దక్కే ఫలిత మేముంది—పాపం?......ఆ తోట నంటిపెట్టుకున్న సుగంధమంతా యెగిరి వచ్చి నన్ను కౌగలించుకున్నదంటే - అతనికి మిగిలేదేముంటుంది? వాసనలేని పూల తోట!...

నా వూహాలకు అంతరాయంగా మా ఇంటి ముందు ఓ కారు ఆగింది. దానిలో రావు దంపతులు, శ్రీహరి, రాధ వున్నారు.

శ్రీహరి “ఒరేయ్, రవణా!” అంటూ కేకలేయసాగాడు.

“ఏమిట్రా పోలికేకలు పెడుతున్నావ్? ఎక్కడికీ ప్రయాణం?” అన్నాను.

“త్వరగా తెముల్చుకు రారా! ఇవాళ భవానీ ప్రసాద్ గారింట్లో విందు” అన్నాడు హుషారుగా శ్రీహరి. వాడిలోని భోజనప్రియత్వం దాచుకుందామనుకున్నా దాచుకునేదిగా కనుపించటం లేదు.

* * *

ఒక్క శ్రీహరే కాదు భోజనప్రియుడు. ఇంకా యీ ప్రపంచంమీద భోజనప్రియులు చాలమంది వున్నారన్న విషయం తర్వాత ఓ వారం రోజులకుగానీ నాకు తెలిసిరాలేదు.

ఆ రోజు నేనూ శ్రీహరీ చేతుల్లో శుభలేఖల కట్టలతో క్లబ్బులో ప్రవేశించాము. ఓ ఐదు నిమిషాల్లో మా యిద్దరి చేతుల్లోని శుభలేఖలన్నీ అయిపోయాయి.

ప్రతి మనిషికీ రెండు చేతులున్నాయి గదా! ఆ క్లబ్బులో వున్న వాళ్ళ ప్రతి చేతిలోనూ ఒక్కొక్క శుభలేఖ వుంది. అడ్డగీరల అమెరికన్ షర్టు వేసుకున్న మిత్రుడు కుడి చేతిలోని శుభలేఖ చూస్తూ “రమణమూర్తి-సంధ్య” అన్నాడు. ఎడంచేతిలోని శుభలేఖ చూస్తూ “శ్రీహరి-రాధ” అన్నాడు.

మరో ఖాదీసిల్కు లాల్చీవాలా చూస్తూ “ఓ చిన్న విషయం గమనించారా మీరు?” అన్నాడు.

“ఏమిటి?” అన్నారు మిగిలినవారు.

“రెండు పెళ్ళిళ్ళు ఒకే లగ్నంలో జరిగితే రెండిటికీ మేమెలా హాజరు కాగలమండీ?” అన్నాడు.

“రెండు పెళ్ళిళ్లూ ఒకే లగ్నంలో, ఒకే స్థలంలో జరుగుతాయి చూడండి - తిరుపతి కొండమీదేగా పెళ్ళి” విడమర్చి చెప్పాడు శ్రీహరి.

మరో భారీ మీసాల గాబర్డిన్ సూట్ వాలా శుభలేఖను పరిశీలిస్తూ అన్నాడు— “అయితే ఒకే లగ్నంలో రెండు పెళ్ళిళ్లు జరుగుతాయి గదా! ఒకే పూట రెండు విందు భోజనాలు చేయడం కొంచెం కష్టమేనే!” అంటూ దిగాలుగా సిగరెట్ పొగ వదలడం ప్రారంభించాడు.

క్లబ్బు నవ్వులతో ప్రతిధ్వనించింది. ★

RATNAM'S N-OIL

అంగనరములు బలహీనత చెంది, చిన్ని దినవో తిరిగి యథాప్రకారం ఆయువూర్త సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలకపేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ దగ్గర, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

